# స్వయం ఉపాధి పథకాలకు సర్కార్ ఊతం

■ బ్యాంకర్ల త్రైమాసిక సమీక్ష సమావేశం

❑ నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వనపర్తిలో ప్రారంభం

❑ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడి

**హైదరాబాద్, మార్చ్ 1, నవభూమి ప్రతినిధి-** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గత పది ఏళ్ళు పాలించిన వారు సంక్షేమ కార్పొరేషన్లను నిర్లక్ష్యం చేశారు. మేం ప్రాధాన్యత రంగంగా భావిస్తున్నాం సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలి స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్‌తో కలిసి 6,000 కోట్లు. మార్చి 2న వనపర్తిలో సీఎం ప్రారంభిస్తారు. సంక్షేమ పథకాల పంపిణీ ఓ పండుగలా నిర్వహిస్తాం దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి. పెట్టుబడులకు బ్యాంకర్లు సహకరించాలి రాష్ట్రంలో పెట్టుబడుదారులకు అవసరమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తు, శాంతిభద్రతలు మంచి వాతావరణం కల్పిస్తున్నాం. ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాము. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా ప్రయాణించాలి. బ్యాంకర్లు అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం బేగంపేటలో బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత పది సంవత్సరాల పాటు పరిపాలించిన వారు సంక్షేమ కార్పోరేషన్లు అన్నిటిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సబ్సిడీలు, మర్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి సుమారు 6,000 కోట్ల విలువైన ఉపాధి పథకాలను మార్చి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారని, స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని తెలిపారు. ఇవి రాష్ట్ర జిడిపిని పెంచుతాయి అన్నారు. రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకమని, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటిఐ ల అడ్వాన్స్మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా, శాంతి భద్రతలు మంచి వాతావరణం కల్పించి ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పడమే కాదు చేసి చూపామని తెలిపారు. ఈ ఒక్క రంగానికి 52,000 కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు 22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు బ్యాంకర్లకు మేలు జరిగిందని, సింగిల్ ఖాతా ద్వారా 22 వేల కోట్లు బ్యాంకుల్లో జమ అయ్యాయని, సింగిల్ స్ట్రోక్ తో పెద్ద మొత్తంలో బ్యాంకర్లకు రికవరీ జరిగిందని బ్యాంకర్లు ప్రభుత్వాన్ని అభినందించాలి అన్నారు. రైతు భరోసా పథకం కింద ఇప్పటికే 11,500



కోట్లు, రైతు బీమా కింద 1,500 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు పథకం కింద సబ్సిడీ మొత్తం 11 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా 1,800 కోట్లు, ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టినట్టు తెలిపారు. వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్టు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు, హైదరాబాదు నగరానికి మూసీ నది మణిహారంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. మూసీ నదిని పునర్జీవింపజేసి ఆదాయంతో పాటు, పరిసరాల్లో నివసించే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మూసీ నది అభివృద్ధి క్రమంలో నిర్వాసితులు అయ్యే వారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూతను అందించాలన్నారు. మూసి నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు.

ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్టు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత ఇస్తాం అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఇండస్ట్రియల్, ఫార్మా, హౌసింగ్ క్లస్టర్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వెల్లువెత్తుతాయి అన్నారు. ప్రపంచాన్ని ఆకర్షించే ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఎమ్మెస్ ఎమ్మి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుత అందించాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని బడ్జెట్ కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 10 ఏళ్ల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది అందుకు అనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు




నవభూమి హైదరాబాద్

02 మార్చి ,2025 ఆదివారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


## బిఆర్ఎస్‌లో కాంగ్రెస్, బిజెపి 500మందితో పాటు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు





**హైదరాబాద్ - మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** తెలంగాభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డితో సహా పలువరు సర్పంచ్ లు, 500 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, మాజీ మంత్రివర్యులు మహమూద్ అలీ, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మల్కాజిగిరి పార్లమెంట్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి కొండంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. "నిన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఢిల్లీ నుంచి వచ్చిన కొత్త ఇంచార్జ్‌కి స్వాగతం పలుకుతూ సమావేశం పెట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఆణిముత్యాల్లాంటి మాటలు చెప్పాడు. 'మంచి మైకుల్లో చెప్పాలి, చెడు చెవుల్లో చెప్పాలి' అని చెప్పాడు. మంచి మైకుల్లో చెప్పుదామని అనుకుంటే, నువ్వు చేసిన మంచి పని ఏదీ లేదు. మైకుల్లో మంచి చెబుదామని అనుకునే సరికి కరెంట్

# బెదిరిస్తే బెదరడానికి ఎవరూ లేరు

**హైదరాబాద్, నవభూమి-** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బెదిరిస్తే బెదరడానికి ఇక్కడ ఎవరు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు అని అభివర్ణించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్ట్‌లకు అనుమతులు ఇస్తేనే తెలంగాణకు రావాలని కిషన్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. ఇన్ని సార్లు ముఖ్యమంత్రి వచ్చి అడుగుతోన్నా.. మీ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మాత్రం తమను ఎందుకు అడగడం లేదని మోదీ కేబినెట్‌లోని మంత్రులు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన పునాదులు వేస్తామన్నారు. పేద వారికి కాంగ్రెస్ పార్టీ అందుబాటులో ఉండేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించామని చెప్పారు. కార్యకర్త మనసు ఎరిగిన నాయకురాలు మీనాక్షీ నటరాజన్ అని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్న



విధానం చూస్తే తనకు నవ్వొస్తుందన్నారు. తాము అడుగుతోంది ప్రధాని మోదీ ఆస్తి కాదన్నారు. తాము కట్టిన పన్నుల నుంచి తమకు నిధులు ఇవ్వమని మాత్రమే అడుగుతున్నామన్నారు. బిహార్, ఉత్తరప్రదేశ్‌కు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకి ఇవ్వరా? అని మోదీ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు మూసీకి నిధుల ఇవ్వమంటే ఎందుకంత అసహనమంటూ బీజేపీ నేతల వైఖరిపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వమంటే ఇవ్వడం లేదన్నారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డును కేంద్ర క్యాబినెట్ ఎజెండాలో ఎందుకు పెట్టడం లేదంటూ బీజేపీ అగ్రనేతలను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కేంద్రం ప్రత్యేకంగా తెచ్చిన ప్రాజెక్టు ఒక్కటైనా తెలంగాణలో ఉందా? అని ప్రశ్నించారు.

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చ్ 1, నవభూమి ప్రతినిధి-** స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించిన సీఎం విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించాలన్న సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించిన సీఎం

# కొల్లాపూర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి నాయకులపైన కాంగ్రెస్ నేతల దాడిని ఖండించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మార్చ్ 1, నవభూమి ప్రతినిధి-** కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య. నిన్న సతాపూర్ లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన సంఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోంది. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా ? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్ గా మారింది. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయి. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బిఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది

# జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, మార్చ్1, నవభూమి ప్రతినిధి-** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి , తదితరులు వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో సీఎంకు అభినందనలు తెలిపిన నేతలు





# హయత్ నగర్ కోర్టు ఆవరణలో
# నూతన బార్ అసోసియేషన్ హాల్ ఘనంగా ప్రారంభం





**ఎల్‌బి నగర్ నవభూమి ప్రతినిధి-** హయత్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్ హాల్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. విజయసేన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హాల్‌ను ప్రారంభించి, న్యాయవాద వృత్తి మహత్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ పి. శామ్ కోసి, అలాగే అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆర్.ఆర్. జిల్లా శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్, జనరల్ సెక్రటరీ ఎన్. సంతోష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

**న్యాయవాద వృత్తికి కొత్త ప్రేరణ**

ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ. నూతన బార్ హాల్ నిర్మాణం న్యాయవాదులకు మరింత సౌలభ్యం కలిగిస్తుందన్నారు. న్యాయవాద వృత్తి ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని, న్యాయసేవలను అందించడంలో న్యాయవాదులు మరింత నిబద్ధతతో పని చేయాలని సూచించారు.

**నూతన హాల్ ప్రత్యేకతలు**

ఈ నూతన హాల్ న్యాయవాదుల సమావేశాలకు, చర్చలకు, కేసులపై మంతనాలకు ఉపయోగపడనుంది. నూతన హాల్ సౌకర్యాలు న్యాయవాదులకు మరింత ఉపయుక్తంగాఉండేలా తీర్చిదిద్దారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు

**భారీగా హాజరైన న్యాయవాదులు**

నూతన హాల్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు, న్యాయవాదులకు, సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కొత్త హాల్ ప్రారంభంతో న్యాయవాదులకు మరిన్ని వసతులు అందుబాటులోకి వచ్చాయని, ఇది వారి వృత్తి జీవితాన్ని మరింత మెరుగుపరుస్తుందని హయత్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సిఐ, అబ్దుల్లాపూర్ మెట్ సిఐ, ట్రాఫిక్ పోలీసులు, కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు, న్యాయవాద వృత్తిలో ఉన్న అనుభవజ్ఞులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఫుట్ పాత్ ఆక్రమణలు వెంటనే తొలగించాలి
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో సమీక్ష సమావేశం







**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 1:** శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో శనివారం జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డితో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పెండింగులో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. రోడ్లు, డ్రైనేజి, మంచినీటి వసతి, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని తెలియచేశారు. నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, పనులలో జాప్యం లేకుండా వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని, శ్రీదేవి థియేటర్-అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని, గంగారం-అపర్ణ లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడాలని చెప్పారు. ప్రజా అవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, జంక్షన్ల సుందరీకరణ పనులు చేపట్టాలని, చెరువుల సుందరీకరణ, పార్కులు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లపై ఆక్రమణలను తొలగించాలని, ఫుట్ పాత్ ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ సమీక్ష సమావేశానికి జోనల్ ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికెడి ప్రసాద్, డీఈ ఆనంద్, శేరిలింగంపల్లి జోనల్ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ తులసి రామ్, ఏసీపీ వెంకటరమణ, టీపీఎస్ లు రవీందర్, జిషాన్, స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, డీఈ కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చర్ల గోరుకొండ గ్రామంలో వైద్య శిబిరం

**చర్ల మార్చి 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గోరుకొండ గ్రామాల్లోడాక్టర్, దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరంను నిర్వహించారు. జ్వరం బాధితులకు రక్త పరీక్ష చేసి, మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది. 38 మందికి సాధారణ వ్యాధుల కు మందులు ఇవ్వడం జరిగినది. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చెయ్యడం జరిగినది. అలాగే ప్రతి నెల గర్భిణీ స్త్రీల పరీక్షలు చేయించుట కొరకు ఆసుపత్రికి రావాలని మరియు సురక్షిత కాన్పు కొరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రము సత్యనారాయణపురం కి రావాలి అని చెప్పడం జరిగినది. ఎన్ సి డి,పరీక్షలు చేసినాము ర్యాపిడ్ఫీవర్స సర్వే చేయించనాము. డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. జ్వరాలు వచ్చిన వెంటనే అశ్రద్ధ చెయ్యకుండా ఆసుపత్రికి కి రావలెనని చెప్పడం జరిగింది. దోమల వలన వచ్చే వ్యాధుల గురించి చెప్పడం జరిగినది. కాచి చల్లార్చిన నీళ్లు త్రాగాలి. నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమతెరలు కట్టుకోవాలి, ఎండాకాలంలో వచ్చే ఎండదెబ్బ జాగ్రత్తలు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ బాబురావు హెల్త్ అసిస్టెంట్స్ వీరమ్మ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నంలో పదో తరగతి చదువుతున్న గడ్డ లావణ్య మనస్థాపంతో పాఠశాల భవనంపై నుండి ఆత్మహత్యా యత్నం

**హైదరాబాద్, మార్చ్ 1, నవభూమి ప్రతినిధి-** మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నంలో పదవ తరగతి చదువుతున్న గడ్డ లావణ్య మనస్తాపంతో పాఠశాల భవనంపై నుండి 9-11-2024 దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడంతో ఆమెకు తీవ్ర గాయాలు, నడుము విరగడం జరిగాయి. మల మూత్రం కూడా తెలియని పరిస్థితి ఉందన్న విషయం ఆమె తండ్రి నాగరాజు కమిషన్‌కు తెలపడంతో స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి 03-03-2025 తేదీనాడు మధ్యాహ్నం 12 గంటలకు ఆ విద్యార్థిని పరామర్శించడానికి రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ (మండలము), లక్ష్మీ గుడా గ్రామం, వాంబే కాలనీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి ఇంటికి వెళ్ళనున్నారు.

## సికింద్రాబాద్ వైఎంసీఏపై ఇటీవమి దాడులు, పరిణామాలపై పలువురి ఖండన

**హైదరాబాద్, మార్చ్1, నవభూమి ప్రతినిధి-** సికింద్రాబాద్ వైఎంసీఏపై ఇటీవల జరుగుతున్న దాడులు, పరిణామలపై మీడియా సమావేశం క్రైస్తవ మత సంఘాల జేఏసీ నేతలు పలువురు ఖండించారు శనివారం మధ్యాహ్నం సోమాజి గూడ ప్రెస్ క్లబ్ లో నగరంలోని ప్రముఖ క్రైస్తవ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది జేఏసీ జేఏసీ అధ్యక్షుడు సాలమోన్ మాట్లాడుతూ వై ఎం సి ఏ సంస్థ ప్రతినిధుల ల సంఘ విద్రోహ శక్తులు దాడులు చేయడం సరైన పద్ధతి కాదని సి ఎస్ ఐ, ఆర్ సి ఎం మేథాడిస్ట్‌జి ఇండిపెండెంట్ పోస్టర్స్ అసోసియేషన్ క్రిస్టయిన్ సేవాసంగ్గ్ బాప్టిస్ట్ హెబ్రోఎన్ ఎంబీ చర్చ్ నేషనల్ క్రిస్టయిన్ కౌన్సిల్ హ్యూమన్ రైట్స్ క్రైస్తవ పరిరక్షన సమితి క్రిస్టయిన్ రైట్స్ ప్రేటెక్షన్ ఫోర్స్ తెలంగాణ బిషప్ కౌన్సిల్ ప్రతినిధులు ఖండించారని ఆయన తెలిపారు క్రైస్తవ మతం పట్ల చిన్నచూపు చూడవద్దని ఆయన కోరారు వై ఎం సి ఏ ఒక్కరి సొత్తు కాదని వై ఎన్ సి ఏ ప్రతినిధి రాజీవ్ సాగర్ చెప్పారు సంఘవిద్రోహశక్తుల ఆగడాలు అరికట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు వైఎంసిఏ లో రాజకీయ జోక్యం చేసుకోవద్దని రాజకీయ పార్టీలను కోరారు ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు

## చంద్రగిరి నగర్ చౌరస్తాలో ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### శ్రీ ఎస్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ - మార్చి1:(నవభూమి ప్రతినిధి)** గాజులు రామాపురం పరిధీలోని చంద్రగిరి నగర్ చౌరస్తాలో ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే ఉచిత మెడికల్ క్యాంపునిప్రతిఒక్కరుఉపయోగించుకోరారు . ఈ క్యాంపులో ఆర్థోపెడిక్ డాక్టర్స్, గైనకాలజిస్ట్ డాక్టర్స్ ,జనరల్ మెడిసిన్ డాక్టర్స్ అందుబాటులో ఉంటారు. ఈసీజీ , షుగర్ టెస్ట్ . బిపి మొదలైనవి ఉచితంగా చెస్తారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కరుణగిరి అభివృద్ధికి ఎంతో కృషి చేశా

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 1:** కరుణగిరి నిర్మాణం, అభివృద్ధికి సర్వ శక్తులు ఒడ్డి కృషి ఎంతో చేశానని విశ్రాంత (పూర్వపు) పీఠాధిపతి మైపన్ పాల్ అన్నారు. కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహెూత్సవాలలో భాగంగా శనివారం స్వస్థత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రేంత పీఠాధిపతి మైపన్ పాల్ మాట్లాడుతూ అనేక విద్యాసంస్థలు, బ్లైండ్ స్కూలు, ఇంగ్లీష్ మీడియం స్కూల్, హాస్పటల్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, దేవుని శక్తి, బలము వారికి అనుగ్రహించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత బిషప్ సగిలి ప్రకాష్, ఫాదర్ లు డైరెక్టర్ మాథ్యూ, వికార్ జనరల్ శౌరి, జార్నీస్, విజయ్ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి

# విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచాలి

■ **కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్**







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 1 :** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెప్పారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సివి రామన్ గారిని స్మరించుకుంటూ గౌతమ్ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్కూల్లో పిల్లలు తయారు చేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ఎమ్మెల్యే ఆసక్తిగా గమనించారు వారిలో ఉన్న ప్రతిభను సృజనాత్మకతను చూసి పిల్లల్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన స్కూలు యాజమాన్యాన్ని అభినందిస్తూనే ఎమ్మెల్యే శ్రీగణేష్ వారికి పలు సూచనలు చేశారు. పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలు, ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని సమాజం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఆటల పట్ల ఆసక్తి పెరుగుతుందని పోరాట పటిమ ఏర్పడుతుందని ఓటమిని తట్టుకుని ముందుకు సాగే ధైర్యం వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్లో కమ్యూనిటీ హాల్ ని ర్మాణానికి స్థలం కేటాయించాలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈరోజు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ తో సమావేశం అయి కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ అవసరం ఉందని పేద, బలహీన వర్గాల వారు కార్యక్రమాలు నిర్వహించుకోవడం కోసం ఖరీదైన ఫంక్షన్ హాల్ లో ఖర్చులు భరించలేరని, అందుకే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కోసం స్థలం కేటాయించాలని కోరారు అలాగే బొల్లారం లోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంతంలో సీవరేజ్ సమస్య పరిష్కరించాలని సీఈఓ ని ఎమ్మెల్యే కోరడం జరిగింది. కంటోన్మెంట్ వార్డ్ వన్ లోని భా వన కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు ఎమ్మెల్యే శ్రీగణేష్. కాలనీలో ఉన్న పలు గల్లీలలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న రోడ్లు మరియు నీటి సమస్య గురించి స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఎలాంటి సమస్య ఉన్నా కూడా కాలనీవాసులు తన దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత తనదని ఎమ్మెల్యే స్థానికులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బస్తివాసులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

■ **మహిళా విభాగం అధ్యక్షురాలు వీనస్ మేరీ**

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 1:** అల్వాల్ మున్సిపల్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలుగా ఎన్నికైన వీనస్ మేరీ కోరారు . అల్వాల్ ఏ బ్లాక్ అధ్యక్షరాలుగా ఎంపికైన ఆమె ఆధ్వర్యంలో శనివారం మొదటిసారి మహిళా కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం అల్వాల్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు .ఈ సమావేశానికి సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ హాజరైనారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ,రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో 9 కార్పొరేటర్లను గెలుచుకునే విధంగా పార్టీ యొక్క విధి విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అభిప్రాయపడ్డారు. అలాగే సాధ్యమైనంత మేరకు పార్టీ మెంబర్షిప్ ను చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రజల కోసం కష్టించి పనిచేసే వారి కి నాయకత్వం అందజేస్తారని తెలియపరిచారు .ఈ కార్యక్రమంలో 135 డివిజన్




అధ్యక్షురాలు పద్మ ,భబిత. విమల దేవి ,శశికళ ,గాయత్రి, నిర్మల ,విజయ, కవిత, రమాదేవి ,సుజాత ,లక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ సాధన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన

# మాదిగ అమరులకు ఘన నివాళులు

**కుత్బుల్లాపూర్- మార్చి-1(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గంలోని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చింతల్ మున్సిపల్ సర్కిల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగాఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణ త్యాగాలు వృధా కాలేవని వర్గీకరణ సాధించుకున్నామని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏ బి సి డి గా వర్గీకరణ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని తెలియజేశారు జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఎంతటి త్యాగానికైనా వెనుకాడమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల చైర్మన్ బూదాల విజయభాస్కర్ మాదిగ, అబ్రహం మాదిగ, యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సింలు మాల, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సలోని,



ఆటో బలరాం మాదిగ,కె కురుమయ్య, భూమయ్య, సాగర్ మాదిగ,విజయ్ కుమార్ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు లాలయ్య మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ సురేందర్ మాదిగ,డప్పు రామస్వామి మాదిగ, తొండ వెంకట్ మాదిగ, గణేష్ మాదిగ, ఎర్రోల్ల కృష్ణ మాదిగ, నరేష్ మాదిగ, ముత్యపాక శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు బీసీ ఆజాది ఫెడరేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, మార్చ్ 1, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీసీ ఆజాది ఫెడరేషన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.బీసీల న్యాయమైనహక్కుల సాధనకు ఫెడరేషన్ మేమెంతో..మాకంత అనే నినాదంతో త్వరలో పల్లెబాట కార్యక్రమం చేపట్టనుంది.ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ప్రచురించిన పోస్టర్‌ను ఎంపీ రవిచంద్ర శనివారం సాయంత్రం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా గౌరీశెట్టి వినోద్,ఇ.సిద్ధార్థ్, ఏ.నరేష్ తదితరులు ఉన్నారు

## జాతీయ సాహిత్య సదస్సులు రవీంద్ర భారతిలో ఘనంగా ప్రారంభం

**హైదరాబాద్, మార్చ్ 1 నవభూమి ప్రతినిధి–** తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ,అక్షరయాన్, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ,అభిజ్ఞ భారతి ఆర్గనైజేషన్‌ల సంయుక్త నియంత్రణలో ప్రారంభమైన జాతీయ సాహిత్య సదస్సులు రవీంద్ర భారతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి .ఆ తరం రచయితుల జీవన ప్రస్థానం మీద ఈ తరం రచయిత్రుల పత్ర సమర్పణలు సెషన్ ని ప్రారంభించారు . వంశ పారం పర్య దీప్తులు కార్యాక్రమం ఆరంభం అయ్యింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసారు పూర్వ ఎన్నికల అధికారి చిట్ల పార్థసారథి ఐఏఎస్ గౌరవ అతిథులుగా దీపికా రెడ్డి గారు , రష్మీ కండ్లెకర్ గారు , డా ముక్తేవి భారతి గారు , సామల రమేష్ , రాణి నల్లమోతు పాల్గొన్నారు . ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్థ సారధి గారు తమ సందేశంలో – అమ్మల నుండే భాష బిడ్డకి వస్తుందని , భాష బ్రతికేది అమ్మల వల్లేనని ,ముఖ్యంగా అక్షరయాన్ 1500 మంది రచయిత్రుల కూటమిగా ఏర్పడి ఎంతో సామజిక సేవ చేస్తుందని కొనియాడారు . రచయిత్రులు టార్చ్ బేరర్స్ గా పనిచేస్తారని గతంలో నిర్వహించిన ఎయిడ్స్ , కన్స్యూమర్ , విత్తనం సదస్సులను గుర్తు చేశారు . సమాజ దిశా నిర్దేశం చెయ్యగలిగేది రచయిత్రులే అన్నారు . 3 తరాల వారసులు ఒకే కళా రూపంలో పాటు పడటం వారిని గుర్తించి వవ వేదిక మీద 20 కుటుంబాల వారిని సత్కరించటం ఆనందంగా ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అరుణా సుబ్బారావు పేరడీ , భూదేవి పాటలు , అహత సంగీతాలయం జయ సూర్య బృందం చేసిన వాద్య గోష్ఠి

## 120 కాలనీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత





**కుత్బుల్లాపూర్ – మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** డి పోచంపల్లి పరిధిలోని 120కాలనీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. దుండిగల్ మండలం అధికారులు ఆధ్యర్యంలో రెవెన్యూ సిబ్బంది జేసిబితో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కూల్చివేతలలో ఆర్ఐతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి యాగం భూమి పూజకి సర్వం సిద్ధం

**భద్రాచలం మార్చి 1 నవభూమి ప్రతినిధి:** ఎటపాక మండలం శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు. ఆశ్రమంలో నిర్వహించే స్థలంలో రేపు అనగా మార్చి 2 ఆదివారం ఉదయం 9:15 నిమిషాలకు శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే ఆశ్రమ స్థలములో 108 మంది జంటలతో నాగలి తో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

# అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- టాస్క్ జాబ్ మేళాలో ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి
- జాబ్ మేళాలో పాల్గొన్న 30 కంపెనీలు,3000 మంది ఉద్యోగార్థులు
- వివిధ ఉద్యోగాలకు 750 మంది యువతీ, యువకుల ఎంపిక
- నియామక పత్రాలు అందజేసిన ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మార్చి 1 (నవభూమి ప్రతినిధి):** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాల్లో స్థిరపడాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిలు ఉద్యోగార్థులకు సూచించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఎంఆర్ఆర్ యువసేన సంయుక్తంగా బొంగులూరులోని ప్రమిద గార్డెన్లో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 3000 మంది ఉద్యోగార్థులకు ఇంటర్వ్యూలు చేశారు. వారిలో దాదాపు 750 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా అందులో కొంతమందికి నియామక పత్రాలను ఎంపీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా జాబ్ మేళా యువతి, యువకులకు ఒక వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాల పేరిట అని, కానీ గత ప్రభుత్వం యువతను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి యువతకు ఉద్యోగాలు కల్పినే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుతో ఎంతో మంది యువతను నైపుణ్యం మెరుగుపరిచి వారికి ఉద్యోగాలు కల్పించడం కోసం పనిచేస్తుందని అన్నారు. దావోస్ పర్యటనలో గత ఏడాది అనేక బహుళ జాతీయ కంపెనీలతో రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. దాని ఫలితంగా ఎన్నో కంపెనీల ప్రతినిధులు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి సంస్థల స్థాపనకు ముందుకు వచ్చారని చెప్పారు. ఆయా సంస్థలు ఏర్పాటుతో ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక సంస్థల ఏర్పాటు జరుగుతుందని వాటిలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. అంది వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం లక్ష్మీపతి గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సేవా దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు, కోడూరి రమేష్, మహ్మద్ గౌస్, రాఘువేందర్, యూత్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షులు సాయి తేజ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, భారత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# ఈవీ గోకార్ట్ డిజైన్ చాలెంజ్‌లో రన్నరప్‌గా గురునానక్ విద్యార్థులు

- అభినందించిన గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ జిఎస్ కోహ్లీ






**ఇబ్రహీంపట్నం, మార్చి 1 (నవభూమి ప్రతినిధి):** కోయంబత్తూరులోని కారీ మోటార్ స్పీడ్ వేలో ఐఎస్ ఈమోటార్ స్పోర్ట్స్ ఉత్తరప్రదేశ్ నిర్వహించిన ప్రతిష్టాత్మక 12వ జాతీయ గోకార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో ఎలక్ట్రిక్ వెహికల్ విభాగంలో గురునానక్ విద్యాసంస్థల విద్యార్థులు రన్నరప్ గా నిలిచారు. దేశవ్యాప్తంగా 80 ఇంజినీరింగ్ కళాశాలలు ఈ పోటీలలో పాల్గొనగా, కోయంబత్తూరులోని కుమారగురు కళాశాల విద్యార్థులు విజేతగా నిలవగా గురునానక్ విద్యాసంస్థల మెకానిక్ విభాగం విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. గురు నానక్ విశ్వవిద్యాలయం చాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ఎస్. సైనీ లు రన్నరప్ గా నిలిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల అసాధారణ విజయాల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటరావు, డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ పి పార్థసారధి, జాయింట్ డైరెక్టర్, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్పి యాదవ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా: టిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - మార్చి1: (నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్ , ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు

# కార్మిక హక్కుల పరిరక్షణే తన ధ్యేయం

## ఆంధ్ర పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 1(నవభూమి-ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఆంధ్ర పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు కంపెనీ యాజమాన్యానికి, కార్మికులకు మధ్య జరిగిన సమావేశానికి యూనియన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు హాజరై పర్మినెంట్ కార్మికుల న్యాయబద్ధ డిమాండ్ అయిన వేతన సవరణను చర్చించగా కార్మికుల వేతనాన్ని 5800 రూపాయల నుంచి 7600 రూపాయలకు పెంచుతూ కంపెనీ యాజమాన్యంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కార్మికుల సంక్షేమమే తన ధ్యేయమని, కార్మికుల హక్కుల పరిరక్షణలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. నూతన వేతన సవరణ ఫిబ్రవరి నెల నుంచి అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన కంపెనీ యాజమాన్యానికి నా అభినందనలతో పాటు కార్మికులకు నా శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ ఎం. సురేష్ బాబు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. రసూల్, ఉపాధ్యక్షులు బిఎంసి రమేష్, సంయుక్త కార్యదర్శి టి. రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగారావు, కోశాధికారి ఎన్. శ్రీను తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం

- రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ కె.సురేంద్ర మోహన్ ఐఏఎస్





**శామీర్‌పేట, మార్చి 01 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘంలో జరుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, ఈ సంఘాన్ని ఆదర్శంగా తీసుకొని వీటిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంఘాలకు అమలు పరుస్తామని తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ, సహకార సంఘాల కమిషనర్ కే.సురేంద్ర మోహన్ ఐఏఎస్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం శామీర్‌పేటను ఆయన సందర్శించి సంఘం యొక్క వ్యాపార లావాదేవీలను పరిశీలించారు. వ్యవసాయ సహకార సంఘం కమిటీ చైర్మన్ డా. రామిడి మధుకర్ రెడ్డి అధ్యక్షతన సంఘంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘం యొక్క కార్యక్రమాలను కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సంఘ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యుల కృషి అభినందనీయం అని అన్నారు. సంఘంలో జరిగే లావాదేవీలు రైతులకు అందుతున్న ఎరువులు, విత్తనాలు, సదుపాయాలను ఫార్మ్ రైజ్ వన్ ప్రాజెక్టు ద్వారా పండ్లు, కూరగాయలు కొనుగోలు రైతులకు ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం యాడారం గ్రామంలోని వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న ఫార్మ్ రైజ్ వన్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సొసైటీ ద్వారా బయటి మార్కెట్ ధర కన్నా 10% అదనంగా ఎక్కువ డబ్బులు అందుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంఘం అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన సాయాన్ని అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రావు, డి సి ఓ వెంకట్ రెడ్డి, అధికారులు, సంఘ డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# చిలకలూరిపేట రైల్వేలైన్ అంశం అసెంబ్లీలో ప్రస్తావిస్తా

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు
- రైల్వేలైన్ సాధన చిలకలూరిపేట ప్రజల చిరకాల వాంఛ

**హైదరాబాద్, మార్చ్ 1, నవభూమి ప్రతినిధి-** ప్రజల ఆకాంక్షల మేర కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శనివారం రైల్వే సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలసి రైల్వేలైన్ అంశాన్ని జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని, కూటమి ప్రభుత్వం రైల్వేలైన్ అంశంపై కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలోనే తాను రైల్వే లైన్ ఏర్పాటు విషయంలో మద్దతు తెలియజేశానని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, పర్యాటక కేంద్రం కొండవీడు మరింతగా అభివృద్ధి జరగ నుందని వెల్లడించారు. విస్తరించే పరిశ్రమలకు, పెరిగే పర్యాటకులకు రైల్వే లైన్ వలన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి, పేట ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ ఏర్పాటుకు సహకరిస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు, పారిశ్రామికవేత్తలు సైతం సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. ఈ అంశంపై ముందడుగు పడాలంటే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వేలైన్ సాధన విషయంలో ముందడుగు పడనుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాల్లూరి బాబురావు, సీపీఐ నాయకురాలు చేరుకుపల్లి నిర్మల, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడపా మోహన్ మాదిగ పాల్గొన్నారు

# హెచ్ఎం, వార్డెన్, ఏఎన్ఎంల వృత్యంతర శిక్షణా కార్యక్రమం

- పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్






**భద్రాచలం మార్చి 1 నవభూమి ప్రతినిధి:** గిరిజన విద్యార్థినీ విద్యార్థుల చక్కటి చదువు, మెనూ ప్రకారం భోజనంతోపాటు వారి వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా సంబంధిత హెచ్ఎం వార్డెన్ మరియు ఏఎన్ఎంలు సమన్వయంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని హెచ్ఎం వార్డెన్ మరియు ఏఎన్ఎం లకు గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం పై తీసుకోవలసిన చర్యలపై ఒకరోజు నిర్వహించిన వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 గంటలు వారు పనిచేస్తున్న చోట ఉండి ప్రతిరోజు పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, అనారోగ్యానికి గురి అయిన పిల్లలను వేరేచోట ఉంచి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల యొక్క వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేయాలని, అలాగే పాఠశాలల్లో ఉన్న సిక్ రూమ్ శుభ్రంగా ఉండేలా చూడాలని, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను దగ్గర్లోని పీహెచ్సీ కి తీసుకెళ్లి వైద్యం చేయించాలని, విద్యార్థికి అనారోగ్యం తీవ్రంగా ఉంటే ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని ఈ విషయాన్ని హెచ్ఎం ద్వారా పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. మీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండే డాక్టర్లతో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెచ్ఈఓ లతో కోఆర్డినేషన్ లో ఉంటూ ప్రతినెల విద్యార్థులకు వైద్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని, పాఠశాలల్లో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని, కిషోర బాల బాలికలకు అవసరమైన కౌన్సిలింగ్ మహిళా డాక్టర్లచే ఏర్పాటు చేయించాలని అన్నారు.

# రైతులకు మద్దతుగా బిజెపి పోరాటం: ఎంపి ఈటల రాజేందర్







**కుత్బుల్లాపూర్ - మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని దుండిగల్ గ్రామంలో రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకున్న సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి అభ్యర్ధన మేరకు నిరసన తెలుపుతున్న రైతులకు మద్దతుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రభుత్వం మెడలు వంచి బీజేపీ పార్టీ మరియు మీ స్థానిక ఎంపీగా రైతుల పక్షాన అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది గత 50 సంవత్సరాలుగా అదే జీవనాధారంగా మూడు తరాలు జీవిస్తు భూమితో ఎంతో అనుబంధం ఏర్పరచుకున్న రైతులు ఈరోజు కన్యాక్రాంతంగా ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వకుండా కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా దౌర్జన్యంగా లాక్కోవడం బీజేపీ పార్టీ తరపున ఖండించడం జరిగింది ఈ కార్యక్రమం లో రైతులకు మద్దతుగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,కొంపల్లి మాజీ కౌన్సిలర్ రాజిరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కార్పొరేటర్ మహేందర్, విజయలక్ష్మి, బీజేపీ నాయకులు ఆకుల మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, భాను గౌడ్, శ్రీధర్, యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయ్, వెంకటేష్ నాయక్, యశ్వంత్, విష్ణు, అఖిల్ గ్రామ ప్రజలు బాధితులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన ప్రజలు

**కుత్బుల్లాపూర్- మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద భాగంగా నియోజకవర్గం వర్గంలోని పలు డివిజన్ నాయకులు,ప్రజలను కలిసి వారి సమస్యలుఅడిగితెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూనియోజకవర్గంలో అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజా సంక్షేమం పట్ల మన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 1:(నవభూమి ప్రతినిధి)** భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు 129 - సూరారం డివిజన్ సాయిబాబా నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్లో జై భీమ్ మహాసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు స్వతంత్ర భారతావనిలో ప్రతి ఒక్కరూ తమ హక్కులనుసాధించుకోగలుగుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,టిఆర్ఎస్ మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, జై భీమ్ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహాసేన సభ్యులు డాక్టర్ అవిజే జేమ్స్, అమర్ బాబు, ఆర్. సిద్దయ్య, మద్దెల సత్యనారాయణ, ఐలయ్య గౌడ్, జె. బాలరాజ్, దానయ్య, మన్నె సత్తయ్య, బాలస్వామి, యేసు రత్నం, యాదయ్య, బాలస్వామి, రాములు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

**కుత్బుల్లాపూర్ - మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** రంజాన్ మాసం పర్వదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందరూ అధికారులతో ముస్లిం మైనార్టీల తో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గ వారితోపాటు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి నాయకులు



# ఎన్యుమారేటర్లకు గౌరవ వేతనం వెంటనే ఇవ్వాలని కమిషనర్‌ను కలిసిన టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ఎస్ పురుషోత్తం







**కుత్బుల్లాపూర్ - మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసిన సుపర్వైజర్లను, ఎన్యుమరేటర్లను గవర్నమెంట్ పూర్తిగా మర్చిపోయింది. ఎందుకంటే వారికి ఇస్తా అన్నా 10000 గౌరవ వేతనం ఇయ్యలేదు. కానీ సర్వే బిల్లు ను అసెంబ్లీలో పెట్టుకుంది. పాస్చేసుకుంది. ఈ సమస్య ను ఖుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ దృష్టి కి కూకట్ పల్లి జోనల్ కమీషనర్ దృష్టి కి తీసుకుపోవడం జరిగింది. సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే లాగే ఉంది. దయచేసి మేం గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. దయచేసి చేసినపనికిగౌరవవేతనంఇయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఎస్యు టిఎఫ్ ఖుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు యస్ పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి కె కుమారస్వామి. యస్ సంగీత, జి.భారతి, గోపీయ, వేంకటేశం, నర్సింహ, మల్లిఖార్జున్, చంద్ర శేఖర్ రెడ్డి, అనిల్ కుమార్, హారేరాం పెద్ద సంఖ్యలో ఎన్యుమరేటర్లు పాల్గొనడం జరిగింది

# శభాష్ ఇషాన్ భూమేష్!

## భూమేష్ సంవత్సర వయస్సలో ఇండియా, బుక్ ఆఫ్ రికార్డ్



**కుత్బుల్లాపూర్ - మార్చి1:(నవభూమి ప్రతినిధి )**చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కు చెందిన భూమేష్, శ్రావ్యల కుమారుడు ఇషాన్ భూమేష్ సంవత్సరం వయసులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొంది ఔరా అనిపించగా, ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా 26 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు, 26 రకాల పక్షులు, 18 రకాల పండ్లు, 22 రకాల కూరగాయలు, 11 రంగులు, 27 రకాల జంతువులు, 21 రకాల వాహనాల గుర్తింపుతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రతిభ కనబరిచిన చిన్నారి "ఇషాన్ భూమేష్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభినందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ కలలను పిల్లలపై రుద్దకుండా, పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించినట్లయితే వారు విశేష ప్రతిభ కనబరచడంతో పాటు ఎన్నో అద్భుతాలను సృష్టిస్తారన్నారు.



## ప్రార్థన మందిరాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – మార్చి1:(నవభూమి ప్రతినిధి)** రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు, కార్పొరేషన్, మున్సిపాలిటీలలోని వివిధ ప్రాంతాలలో గల మసీదులు, ఈద్గాల వద్ద మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్పార్టీవిప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మసీదులు, ఈద్గాలు, ఇతర ప్రార్థన మందిరాల వద్ద పారిశుద్ధ నిర్వహణ, మంచినీటి సౌకర్యం, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేపట్టి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. మౌలిక వసతులకల్పనలోభాగంగానియోజకవర్గంలోని మసీదుల వద్ద ఏవైనా పనులు మిగిలిపోయినట్లైతే యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, ఈఈ కిష్టప్ప, లక్ష్మీ గణేష్, వివిధ విభాగాల అధికారులు, ముస్లిం మత పెద్దలు, పలు డివిజన్ల అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

**కుత్బుల్లాపూర్ – మార్చి1:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు



## హైమాస్ట్ పోల్‌ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ,– మార్చి1:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారంలో గల చిత్తారమ్మ దేవి నగర్ లోహై మాస్ట్ పోల్ నీ ప్రారంభించినటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో చిత్తారమ్మ దేవి నగర్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి , జనరల్ సెక్రెటరీ పోచందర్ , ట్రెజరర్ సతీష్ , పీఎం రెడ్డి నగర్ జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి చిత్తారమ్మ దేవి నగర్ కమిటీ సభ్యులు మరియు పి.ఎం.రెడ్డి నగర్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## గాజులరామరం శివ సాయి హిల్స్‌లో వైష్ణవ ఓలిప్యాడ్ సైన్స్ ఎక్స్‌పో






**కుత్బుల్లాపూర్ – మార్చి1: (నవభూమి ప్రతినిధి)** గాజుల రామరం శివ సాయి హిల్స్‌లో వైష్ణవ ఓలిప్యాడ్ సైన్స్ ఎక్స్పో సందర్భముగా పిల్లలతో కలిసి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ స్కూల్ ఇన్చార్జ్ రాజు మహేందర్ రెడ్డి టీచర్స్ స్కూల్ స్టాప్ పాల్గొన్నారు

## అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ – మార్చి1: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పలు కాలనీ అభివృద్ధి కొరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## సైన్స్ ఫెయిర్ల్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచుతుంది












**కుత్బుల్లాపూర్ – మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ నందు విజ్ఞాన శాస్త్రం పేరుతో నిర్వహించిన సైన్స్ఫెయిర్నుపాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విజ్ఞానాన్ని వికసింపజేసి జ్ఞానాన్ని సృష్టించి భావి భారత శాస్త్రజ్ఞులని తయారు చేసే ఆధునిక విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థుల సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు ఒక అద్భుతమైన వేదిక అని ఈ సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించిన ప్రాజెక్టులు వారి పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరిచేలా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంల భాగంగా కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ చైర్మన్ పి. శివయ్య, వైస్ చైర్మన్ మండవ శ్రీనివాస్ గౌడ్, పాఠశాల కరెస్పాండెంట్ యం సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# కొలను శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి, నల్ల పోచమ్మ దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది.అన్నదాన మహోత్సవం కూడా ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాలు విజయవంతం కావడంతో సహకరించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు, కమిటీ ప్రతినిధులు రామ్ చందర్ నాయక్, బాలకృష్ణ, రమణ, శివ నాగరాజు యాదవ్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి :( నవభూమి ప్రతినిధి)** గాంధీనగర్‌లోని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో, భాగ్యరధి డిగ్రీ కాలేజ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో భాగ్యరధి ఫెస్ట్ 2025 ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని ప్రముఖులు దీప ప్ర?్వలనంతో ప్రా మేము ప్రారంభించి, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన ప్రసంగాలు చేశారు.భాగ్యరధి డిగ్రీ కాలేజ్ అధినేత వెంకట్రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించగా, రామకృష్ణ కుచిపూడి, రమేశ్ బాబు, ప్రిన్సిపాల్ గోవింద్ రెడ్డి, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ ప్రత్యేకంగా మాట్లాడారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సిబిసిఎస్ గ్రేడింగ్‌లో 10/10 సాధించిన విద్యార్థులకు విశేష ప్రోత్సాహం అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. విజేత విద్యార్థి తన తల్లిదండ్రులతో కలిసి భారత్‌లో ఏ ప్రాంతానికైనా మూడు విమాన టిక్కెట్లు పొందుతారు. అంతేకాక, వసతి ఆహారం ఖర్చులను కూడా కళాశాల యాజమాన్యం భరించనుంది.ఏప్రిల్/మే నెలల్లో జరిగే సెమిస్టర్, వివన్ సెమిస్టర్, వివన్ సెమిస్టర్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ధైర్యాన్ని నింపుతూ, సమాజంలో నిలదొక్కుకునేలా ప్రోత్సహించారు. ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఉత్సాహభరితంగా సాగి, హాజరైన వారిని అలరించాయి.ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాయిలో విజయవంతం చేసిన భాగ్యరధి డిగ్రీ కాలేజ్ యాజమాన్యం, ఫ్యాకల్టీ, విద్యార్థులనుఅభినందిస్తూ, వారు మరింత ఎత్తుకు చేరాలన్నారు







# తునికాకు సేకరణకు ప్రభుత్వం వెంటనే టెండర్లను నిర్వహించాలి

- 50 తునికాకు కట్టకు 5 రూపాయలు చెల్లించాలి
- ప్రభుత్వమే తునికాకు సేకరణ చేపట్టాలి
- తునికాకు సేకరణ ప్రజలకు నేరుగా చేతికే డబ్బులు చెల్లించాలి: న్యూడెమోక్రసీ




**పాల్వంచ టౌన్ మార్చి 1 నవభూమి ప్రతినిధి:** తునికాకు సేకరణ కొరకు ప్రభుత్వం వెంటనే టెండర్లను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పక్షంలో ప్రభుత్వ మే తునికాకు సేకరణ చేపట్టాలని సిపిఐ(ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్యుల సమావేశం ముసలి సతీష్ అధ్యక్షతన పాల్వంచ పట్టణ గాంధీనగర్ లో ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వేసవికాలం లో గిరిజన ప్రజల జీవనాధారం, తునికాకు సేకరణకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే టెండర్లను నిర్వహించి తునికాకు మోడెం కొట్టించాలని (ప్రూనింగ్ పనులు) ఆయన డిమాండ్ చేశారు. 50 తునికాకు కట్టకు 5 రూపాయలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న బోనస్ ను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తు న ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్.కె.ఉమర్, జిల్లా, డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, రెడ్డి, రాఘవులు, నాగరాజు, సోమ వినోద, సమ్మక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# నక్సలిజాన్ని నిర్మూలించాలి - శాంతిని పునరుద్ధరించాలి

- చత్తీస్‌గఢ్ పోలీస్ ఫోర్స్ సెక్టార్ ఐజి రాకేష్ కుమార్ అగర్వాల్
- ఆదివాసీలకు నిత్యవసర సరుకుల పంపిణీ






**చర్ల మార్చి1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ, రాష్ట్ర సరిహద్దు, బీజాపూర్ జిల్లా పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 151వ బెటాలియన్‌కు చెందిన కోరగుట్ట క్యాంపులో సివిల్ ఆక్టివ్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఇందులో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కౌరుగట్ట చుట్టుపక్కల ఉన్న కంచల, బట్టిగూడెం, దామవరం, జిడ్‌పల్లి, గాధిగూడ, మినగట్ట తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు కోరగుట్ట క్యాంపుకు చేరుకున్నారు. అక్కడ సిఆర్పిఎఫ్ ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఐజి రాకేష్ అగర్వాల్, డిఐజి ఎన్‌కె సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఛత్తీస్‌గఢ్ సెక్టార్, రాజీవ్ కుమార్, కమాండెంట్-151, రంజన్ ప్రకాష్, డిప్యూటీ కమాండెంట్, లీల్ మోహన్ కుమార్ అసిస్టెంట్ కమాండెంట్ మరియు డాక్టర్ నీరజ్ పాండే, వైద్య అధికారితో పాటు పలువురు సీనియర్ అధికారులు ఆయనకు హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఐజి, రాకేష్ అగర్వాల్ ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి మరియు నక్సలిజాన్ని నిర్మూలించడానికి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కృతనిశ్చయంతో ఉందని అన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలని, ఏ సమస్య వచ్చినా సమీపంలోని శిబిరాన్ని సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. శిబిరం ద్వారా వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద, గ్రామస్తులకు సైకిళ్లు, దుప్పట్లు, చీరలు, ధోతి, వ్యవసాయ పరికరాలు, దీపాలు మొదలైన నిత్యవసర వస్తువులను అందించారు, స్థానిక గ్రామాల నుండి వచ్చే యువతకు క్రీడా సామగ్రిని కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున వచ్చిన చిన్న పిల్లలకు స్కూల్ డ్రెస్ బ్యాగులు, నోట్ బుక్కులు, పుస్తకాలు, స్టేషనరీ తదితర సామగ్రిని అందించారు. సిఆర్పిఎఫ్, పరిమితిని విధించడం వల్ల జరుగుతున్న అభివృద్ధి మార్పులను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముందు అండర్‌లైన్ చేసారు. గ్రామస్తుల తరపున రహదారిని నిర్మించి బస్సులు నడిపినందుకు భద్రతా బలగాలకు పరిపాలనకు ఇన్‌స్పెక్టర్ జనరల్ ముందు కృతజ్ఞతలు తెలిపారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద, కార్యక్రమం ముగింపులో గ్రామస్తులకు విందు కూడా ఏర్పాటు చేశారు, కమాండెంట్ 151 బెటాలియన్ రాజీవ్ కుమార్, వచ్చిన గ్రామస్తులందరికీ ప్రజా సమస్యల పట్ల 151 బెటాలియన్ యొక్క సంకల్పాన్ని పునరుద్ఘాటించారు

# ఎండలు టాప్ లేపేస్తాయ్.. బాబోయ్.!

## ఏకంగా 125 ఏళ్ల రికార్డు బద్దలవుతుంది

**హైదరాబాద్-నవభూమి ప్రతినిధి:** తెలంగాణలో ఎండలు మంట పుట్టిస్తున్నాయి. ఇప్పుడే ఈ స్థాయిలో ఉంటే ఏప్రిల్, మే నెలలో ఎండల తీవ్రత ఎలా ఉంటుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్రంలో ఎండలు మరింత పెరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 36-38.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో 37 డిగ్రీలకు పైగానే పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరిలో వర్షపాతం సాధారణం కంటే 50 శాతం తగ్గిందని, దీంతో భూమిలో, గాలిలో తేమశాతం తగ్గాయని.. దేశంలో వేడి పెరగడానికి ఇదో కారణమని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. 125 సంవత్సరాల సరాసరి తో పోల్చితే ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయంటున్నారు. 1901 నుంచి 2025 వరకు సరాసరి తీసుకుంటే ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. మార్చి, ఏప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుంది. ఎండ తీవ్రతతో పాటు వడగాలుల శాతం కూడా పెరుగుతుంది. దక్షిణ తెలంగాణలో ఎండ తీవ్రత సాధారణ స్థాయి కంటే పెరిగే అవకాశం ఉంది. మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్య అవకాశాలున్నాయి. దక్షిణ పెన్సిలర్ ఇండియా మొత్తం కూడా 125 సంవత్సరాల సగటు తీసుకుంటే ఈ సంవత్సరం టెన్త్ ప్లేస్ లో తెలంగాణ ఉందంటోంది వాతావరణ శాఖ

# సేవా భావంతో పేదలకు ఉచిత పరీక్షలు,మందులు హర్షణీయం

■ హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింధం శ్రీకాంత్



**కూకట్‌పల్లి, మార్చి 01, (నవభూమి ప్రతినిధి) :** సేవా భావంతో వైద్య శిబిరాల ద్వారా పేదలకు ఉచిత పరీక్షలు, మందులు అందించడం హర్షణీయమని హైదర్ నగర్ డివిజన్ బీ.ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది సింధం శ్రీకాంత్ అన్నారు. శనివారం రామ్ నరేష్ నగర్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రాంగణంలో కల్వరి టెంపుల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ క్యాంపు లో జనరల్ ఫిజీషియన్, చిల్డ్రన్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, ఎముకలు, కీళ్ల వైద్యులు (ఆర్తోపెడిక్) నిపుణులచే 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు చేస్తున్న సేవకి కల్వరి టెంపుల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ సతీష్ కుమార్ కి, హాస్పటల్ ఎం డి డాక్టర్ రాజేష్ కి కృతజ్ఞతలు తెలియజేసి వారిని అభినందించారు. అనంతరం కల్వరి టెంపుల్ హాస్పటల్ ఎం డి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు



నాణ్యమైన స్వచ్ఛమైన వైద్యాన్ని తక్కువ ధరకే అందించాలని ఉద్దేశంతో డాక్టర్ సతీష్ కుమార్ కల్వరి టెంపుల్ ఆసుపత్రిలో స్థాపించారని పేర్కొన్నారు,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు చాట్ల రవి, రాఘవేంద్ర రెడ్డి, షరీఫ్ బాయ్,షకీల్ పాషా, రాము, ఎండి కలీం, దారు వెంకటరావు, మహమ్మద్ హుస్సేన్, నక్క సురేష్, ఇబ్రహీం బాయ్, అంబేద్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాద దానయ్య, సాదా రమేష్, కల్వరి టెంపుల్ హాస్పిటల్ అడ్మిన్ రాజా శ్రీధర్, రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ కమలాపురంలో స్వయం పరిపాలన దినోత్సవం

**మంగపేట,మార్చి01(నవభూమి):** కమలాపురం ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి గా అంతటి పవన్, ఎంపీ గా జె.ప్రశాంతి, ఏమ్మెల్యేగా మల్లికార్జున్, కలెక్టర్ గా రామ్ చరణ్, అడిషనల్ కలెక్టర్ గా అక్షిత, అర్జెడిగా చందన, మరియు శివ, డిఈ ఓ గా టి .చందు, డిప్యూటి ఈ ఓ గా నిమ్మల రాకేష్, ఏమార్వోగా అన్విత,హెచ్ఎం గా మోహన్ రాజ్, ఎంఈఓ గా వజీనిపల్లి అక్షయ, ఏపిపిసి చైర్మన్ గా రేణు అక్షయ వారి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం మంచి అనుభూతి ని మిగిల్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం గడ్డి శ్రీనివాస్, ఇంచార్జి హెచ్ఎం ప్రసాద్ ఉపాధ్యాయులు నర్సింహా రావు,నాగలక్ష్మి, నాగమ్మ, బూలక్ష్మి, రమేష్ పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో సర్వహంగులు

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

■ రూ.2.56 కోట్ల ఎస్డీఎఫ్ నిధులతో తరగతి గదులు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 1:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2.56 కోట్ల ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులకు పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం ప్రారంభోత్సవం చేశారు.

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.78 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభోత్సవం చేశారు.

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.78 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎంఈఓ వెంకటయ్య, కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభోత్సవం చేశారు.

మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్రనాయక్ తండాలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదులను ఎంఈఓ వెంకటయ్య, కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండాలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే అదనపు తరగతి గదులను మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్లు వి.గంగాధర్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చూడముచ్చటైన తరగతి గదులు డ్యూయల్ డెస్కులు, విద్యుత్తు వెలుగులు, పరిశుభ్రమైన టాయిలెట్లు, స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంక్‌లు, వంటగదులు, భోజనశాలలు, వాకింగ్ ట్రాక్‌లు, చుట్టూ ప్రహరీ గోడలతో సకల సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఏస్ఈడబ్ల్యూ ఐడిసి ఈఈ రామ్ కుమార్, డీఈ కలిముద్దీన్, ఏఈ శ్యామ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు

## ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు

**కూకట్‌పల్లి, మార్చి 01, (నవభూమి ప్రతినిధి) :** ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు అన్నారు. ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగొరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగోరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదిక ను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్పులు సాధించిన కే దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉ గోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం కే దివ్య ను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి., పద్మా, మంజుల, గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మిర్యాలగూడలో...**

ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు రూ.5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్న, జి సంధ్యారాణి, కే అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



